
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 2 జూలై 2026



# బీహార్‌కు చెందిన మిస్సింగ్ వ్యక్తిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన హిందూపురం టూ టౌన్ పోలీసులు...

హిందూపురం, జూన్ 1 (అనంత ప్రభ)

బీహార్ రాష్ట్రంలోని నవాడ జిల్లా, బహదూర్‌పూర్ గ్రామానికి చెందిన రంజిత్ చౌదరి (తండ్రి: రామేశ్వర్ చౌదరి) బెంగళూరులో ట్రక్కు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

ఈ నెల 26-06-2026న స్వగ్రామం నుంచి బెంగళూరుకు బయలుదేరిన రంజిత్ చౌదరి ప్రయాణ మధ్యలో హిందూపురం రైల్వే స్టేషన్‌లో దిగాడు. అనంతరం మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పట్టణంలోని రహమత్‌పూర్ ప్రాంతంలో సంచరిస్తూ కనిపించాడు. ఈ సమయంలో తన మొబైల్ ఫోన్‌ను ఒక టైలర్ షాపులో ఛార్జింగ్ కోసం ఉంచి వెళ్లిపోయాడు. తిరిగి అక్కడికి రాకపోవడంతో అతని ఆచూకీ తెలియకుండా పోయింది.

ఎస్పీకి ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు...

రంజిత్ చౌదరి కోసం కుటుంబ సభ్యులు హిందూపురం వరకు వచ్చి అనేక ప్రాంతాల్లో గాలించినప్పటికీ సమాచారం లభించలేదు. దీంతో అతని కుమారుడు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారికి మొబైల్-3 ద్వారా ఫిర్యాదు చేశారు.

ప్రత్యేక గాలింపుతో ఆచూకీ గుర్తింపు

ఫిర్యాదు అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ గారు స్పందించి హిందూపురం టూ టౌన్ పోలీసులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎస్పీ ఆదేశాల మేరకు హిందూపురం టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పలు ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణ జరిపి రంజిత్ చౌదరిని క్షేమంగా గుర్తించారు.

కుటుంబ సభ్యులకు అప్పగింత...



రంజిత్ చౌదరి ఆచూకీ లభించిన వెంటనే అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం ఈ రోజు అతనిని అతని అల్లుడు సోను చౌదరికి అప్పగించారు.

పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..

తమ కుటుంబ సభ్యుడిని సురక్షితంగా గుర్తించి అప్పగించినందుకు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారికి, హిందూపురం టూ టౌన్ పోలీసులకు రంజిత్ చౌదరి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

కుటుంబ సభ్యుల నుంచి దూరమైన వారు, తప్పిపోయిన వ్యక్తులు లేదా మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని హిందూపురం టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఆ రోజు సీఎం చంద్రబాబు కృషి.. ఈనాటి సెంట్రల్ యూనివర్శిటీ : ఎమ్మెల్యే సునీత



- స్నాతకోత్సవ వేడుక సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాష్ట్రపతి, గవర్నర్, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన సునీత
- పాదయాత్ర గాయాలను ఎమ్మెల్యే సునీతకు చూపించిన మంత్రి లోకేష్

తాడిపత్రి, జూన్ 1 (అనంత ప్రభ)

అనంతపురం ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే.. ఈ రోజు జిల్లాలో మనకు కనిపిస్తున్న సెంట్రల్ యూనివర్శిటీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ తొలి స్నాతకోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. అంతకుమందు స్నాతకోత్సవానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ తో సమావేశమైన సందర్భంగా ఆయన ఎమ్మెల్యే సునీతతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీద ఉన్న గాయాలను ఆమెకు చూయించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు కార్యకర్తలు షేక్ ఇచ్చినప్పుడు అయిన గాయాలు ఇవి అని చెప్పారు. ఆరోజు ప్రజలు, కార్యకర్తలు చూపించిన అభిమానం ఈ గాయాల రూపంలో జ్ఞాపకంగా నిలిచిపోయాయని లోకేష్ అన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆ రోజు స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీలో ఇంత మంది ప్రముఖుల మధ్య జరిగిన తొలి స్నాతకోత్సవ వేడుకలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ లాంటి గొప్ప వ్యక్తులు పాల్గొన్న ఈ స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఆనందం చూస్తుంటే.. చాలా సంతోషం వేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఆ రోజు ఎన్నిఅడ్డంకులు ఎదురైనా, సౌకర్యాలు లేకపోయినా యూనివర్శిటీకి తొలి అడుగు పడేలా చేశారన్నారు. ఈ రోజు ఇంత పెద్ద యూనివర్శిటీ జిల్లాలో ఉండటం ఇక్కడి యువత అదృష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అసైన్డ్ భూముల్లో గాలి మరల కంపెనీ ఇష్టారాజ్యం

- తహశీల్దారు మరియు రైతు అనుమతి పొందని జలస్ట్రా గాలిమర కంపెనీ
- రైతు అడిగితే మాటలు యుద్ధాన్ని ప్రదర్శిస్తున్న జలస్ట్రా కంపెనీ ఉద్యోగి

కూడేరు, జూన్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో గత మూడు నెలలుగా జలస్ట్రా కంపెనీ గాలిమర్ల ఏర్పాటు కోసం కలగళ్ల గ్రామంలో పరిశోధనలు జరుగుతున్న విషయం తెలిసిందే, అయితే గాలి మరల కంపెనీలు గాలి పీడన వ్యత్యాస టవర్ ను ఏర్పాటు చేయాలంటే మొదటిసారిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలి మరల కంపెనీలు ( పర్యావరణ అనుమతుల కోసం) తహశీల్దారు కార్యాలయంలో అనుమతులు పొందాల్సి ఉంటుంది. కాగా ఏ గ్రామాల్లో అయితే సెన్సింగ్ టవర్ ఏర్పాటు చేస్తారో ఆయా గ్రామ రైతులను సంప్రదించి టవర్ ఏర్పాటుకు వారి సిగ్నల్ ఏరియాను బట్టి రైతులతో సంప్రదించి రైతుల సర్వే నంబర్లలో సెన్సింగ్ టవర్ ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాంటిది కలగళ్ల గ్రామంలో సెన్సింగ్ టవర్ ఏర్పాటు కోసం జలస్ట్రా కంపెనీ సిగ్నల్ ఏరియా కి సెలెక్ట్ చేసిన సర్వే నంబర్ల రైతులకు తెలియకుండా సిగ్నల్ పాయింట్ కి సిమెంట్ బెట్టింగ్ ను ఏర్పాటు చేశారు. దాంతో రైతు మాకు తెలియకుండా మా పొలంలో



దొంగచాటుగా రాత్రి కి రాత్రే బిడ్డింగ్ ఎలా వేస్తారంటూ కలగళ్ల రైతు జలస్ట్రా కంపెనీ ఉద్యోగులను ప్రశ్నించడంతో రైతులకు సరియైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వైఖరిని ప్రదర్శిస్తూ నిన్ను మేము పర్మిషన్ అడగాల్సిన అవసరం లేదంటూ రైతుపై మాటల యుద్ధానికి దిగడంతో ఆ రైతు చేసేది ఏమి లేక రైతు జిల్లా ఉన్నత రెవెన్యూ అధికారులను సంప్రదించినట్టు తెలుస్తుంది. జలస్ట్రా కంపెనీపై (మరొక కథనం రేపటి భాగంలో)

# ధర్మవరంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంఛన్ పంపిణీ

ధర్మవరం, జూన్ 1 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం బుధవారం ధర్మవరం పట్టణంలోని పై కాలనీలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, కూటమి నాయకులతో కలిసి పాల్గొని ఇంటింటికీ వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీ అనంతరం హరీష్ బాబు లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పలువురు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు ఇతర అర్హుల జీవన భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి సమాంతరంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల



నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని హరీష్ బాబు స్పష్టం చేశారు. పింఛన్ లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి ఇళ్ల వద్దకే సేవలు చేరేలా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు రమేష్, పులకుంటల మహేష్, కొండమీద రాయుడు, నాగమణి, శ్రీరాములు, రాజు, ముకుంద, మంజు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సైకిల్స్ పంపిణీతో తెదేపా నూతన పాటి విశ్వనాథ్ కు అభినందనల వెల్లువ

- ఆర్థిక మంత్రి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా సైకిల్ పంపిణీ
- ఐ సి ఎఫ్, సహకారం మరువలేనిది నూతన పాటి విశ్వనాథ్

కూడేరు, జూన్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కదరకుంట గ్రామం లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరియు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు తెదేప నాయకులు నూతన పాటి విశ్వనాథ్ మంగళవారం రోజున కడదరకుంట లో ఇన్ఫునెన్స్ చార్టిబుల్ ఫౌండేషన్ సహకారం తో 50% సబ్సిడీ తో 42మంది కి విద్యార్థులకు సైకిల్స్ ను పంపిణీ చేశారు. దాంతో కడదరకుంట, చోళసముద్రం జయపురం ఆయా గ్రామాలలో విద్యార్థులకు సి ఎఫ్ ఐ సంస్థ సబ్సిడీతో సహాయ సహకారాలు అందించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు నూతన పాటి విశ్వనాథ్ ను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమం లో సి ఎఫ్ ఐ సంస్థ విజయ్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# భాష్యం పాఠశాలలో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

ఆదోని భాష్యం-2 పాఠశాలలో భాష్యం చైర్మన్ రామకృష్ణ ప్రోత్సాహంతో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల జెడ్ఈఓ మాచాని కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యుల సేవలను గుర్తు చేసుకున్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల, ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు తీసుకునే శ్రద్ధ, వారు అందించే సేవలు, వారి కష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రాణాలను కాపాడుతూ ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించే వైద్యుల నైపుణ్యం, అంకితభావాన్ని గౌరవించేందుకు నేషనల్ డాక్టర్స్ డే నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భావితరాలు వైద్యుల అవసరాన్ని, వారి సేవలను గుర్తించి గౌరవించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య అలవాట్లను పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా మధు హాస్పిటల్ డాక్టర్ అనిల్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మనోజ్‌లను పాఠశాల తరఫున సన్మానించి మొక్కలను అందజేసి అభినందనలు తెలిపారు. భాష్యం ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు




ఆరోగ్య అలవాట్లు, వైద్యుల పట్ల గౌరవం, వారి సేవలను గుర్తించే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం రేవతి నేషనల్ డాక్టర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



యాడికి, జూలై 1 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో మండల అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రి రహంతుల్లా, యేసయ్య, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు

## తెలుగు చైతన్య వేదిక శిక్షణ పూర్తి చేసిన టీడీపీ నాయకులకు అభినందన పత్రాలు



యాడికి, జులై 1(అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగు చైతన్య వేదిక శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ శిక్షణలో పాల్గొని సమర్థవంతంగా పూర్తి చేసిన నాయకులు, యూనిట్ ఇన్‌చార్జిలకు పార్టీ నాయకత్వం అభినందన పత్రాలను అందజేసింది. ఈ సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని స్థానిక టీడీపీ నాయకులు చంద్రశేఖర్ (మేస్త్రి చంద్ర), చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకత్వం తరపున అందజేసిన అభినందన పత్రాలను అందుకున్నారు. తెలుగు చైతన్య వేదిక శిక్షణ కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై అవగాహన, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అవసరమైన అంశాలపై నాయకులకు శిక్షణ అందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు

## అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



యాడికి, జూలై 1 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది ఆధ్వర్యంలో యాడికిలోని హాస్పిటల్ కాలనీ, చౌడేశ్వరి కాలనీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దడియాల ఆది మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు నెలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పెన్షన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ సర్వేపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ ఎస్.ఎల్. ఈరలక్కప్ప రోళ్ల మండలం రెవిన్యూ అధికారి గారికి లేఖ!



మడకశిర, జూన్ 1 (అనంత ప్రభ)

ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఇంటింటికి వెళ్లి సర్వే చేయాల్సిన అధికారులు ఆ విధంగా వ్యవహరించడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

వెంటనే క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు

## సామాజిక పింఛన్ పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్





తాడిపత్రి, జూన్ 1 (అనంత ప్రభ)

తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారి సూచనల మేరకు ఈ నెల పట్టణంలోని నందలపాడు లో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, పెన్షన్లను సచివాల సిబ్బంది ద్వారా తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పింఛన్లను పంపిణి చేశారు. నందలపాడు లో మొత్తం 316 పెన్షన్లు. దానిలో వృద్ధాప్య వితంతు పెన్షన్ లు 242, వికలాంగుల పెన్షన్స్ 56, సింగిల్ ఉమెన్ పెన్షన్స్ 08, 15000 రూపాయల ప్రకారం నలుగురు డిఎంహెచ్‌ఓ పెన్షన్లు, ఇతర పెన్షన్లు 06 మొత్తంగా రు 14,22,500 వారి ఇంటి వద్దకు సచివాల సిబ్బందితో కలిసి వెళ్లి పంపిణీ చేయడం జరిగినది అలాగే ఈ నెల స్పోజ్ పెన్షన్స్ కొత్తగా 02 వచ్చాయని విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శబ్నం,, సిబ్బంది రామయ్య, ఇజ్రాయిల్, రామాంజినేయులు, మురళి, పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



యాడికి, జూలై 1 (అనంత ప్రభ)

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయలచెరువులోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. రాయలచెరువు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధ వైద్యులలో ఒకరు మరియు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బి.సి రాయి వైద్యరంగంలో ఆయన చేసిన అసమానమైన సేవలకు గుర్తుగా భారత దేశంలో ప్రతి సంవత్సరం జూలై ఒకటో తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. రాయలచెరువు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ దేవరాజ్ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ శేషానందరెడ్డి, రవి ప్రసాద్, సత్యనారాయణ, రవికుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ శెట్టి, సూర్యనారాయణ, రంజిత్ కుమార్, కులశేఖర్, ఇస్మాయిల్, శ్రీధర్ బాబు, రామమోహన్ రెడ్డి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన లక్ష్మన్నకు ఘన సన్మానం



యాడికి, జులై 1(అనంత ప్రభ)

చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్‌ఈవోగా విధులు నిర్వహించిన లక్ష్మన్న పదవీ విరమణ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని లక్ష్మన్న అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి, 104 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి, జిల్లా లెప్రసీ మరియు టీబీ కంట్రోల్ ఆఫీసర్, తాడిపత్రి ప్రాంతంలోని మెడికల్ ఆఫీసర్లు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసిన సిబ్బంది, జిల్లా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కల మాధవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, ఏపీ ఎన్జీవో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జమీల తదితరులు హాజరై లక్ష్మన్న సేవలను ప్రశంసించారు. ప్రజారోగ్య రంగంలో లక్ష్మన్న అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం



యాడికి జులై 1(అనంత ప్రభ)

లయన్స్ క్లబ్ ఆఫ్ వేడుకాపురం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వైద్యుల సేవలను కొనియాడుతూ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు విశ్వనాథ్, గుండా నారాయణస్వామి మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అహర్నిశలు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోగులకు నమ్మకాన్ని కల్పిస్తూ, ప్రాణాలను కాపాడే గొప్ప బాధ్యతను వైద్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పరమేష్, సాయి సుమంత్ రెడ్డి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, మరియు లింగం చంద్రశేఖర్, కుండా లక్ష్మీనారాయణ,మూలింటి శివప్రసాద్, మార్కే చంద్రమౌళి, శివకోటి, వెంకట్రాముడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసంద్రంగా మారిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ నివాసం



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలు ఆమె నివాసం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి వివిధ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచే ఆమె నివాసం వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి రాకతో పరిసర ప్రాంతం జనసంద్రంగా మారింది. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యకర్తలు హ్యాపీ బర్త్‌డే ఆది కృష్ణమ్మ అక్క అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆది కృష్ణమ్మ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆమెకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఆమె నివాసం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని తలపించింది

## కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)

అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం కోసం విచ్చేసిన గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు, గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ ని హెలిపాడ్ వద్ద స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.అనంతరం మంత్రి నారా లోకేష్ గారితో కలసి మాట్లాడి కేంద్రీయ విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం జరిగింది.

## చిన్న జలాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



శింగనమల, జూన్ 1 (అనంత ప్రభ)

సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు చిన్న జలాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్ ధనుంజయ చలపతి నరసింహులు రాము సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం



శింగనమల, జూన్ 1 (అనంత ప్రభ)

గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి. శింగనమల నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, పింఛన్ల పంపిణి శిశీగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అనధకం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు పింఛన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఒకటవ తారీకే ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపించేసే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కేశవ నవీన్ నాగార్జున తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ




యాడికి జులై 1(అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ ముస్కిన్ ఫుల్ హక్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి వార్డుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. డెంగ్యూ జ్వరం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా దోమలు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చని, తద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.

అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్‌లోని ల్యాబ్‌ను పరిశీలించి, జ్వరంతో వచ్చే ప్రతి ఒక్కరికీ డెంగ్యూ, మలేరియా, చికెన్‌గునియా, టైఫాయిడ్ తదితర రక్త పరీక్షలు నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ అబూబక్కర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నబీ రసూల్, యూపీహెచ్‌సీ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పింఛన్ భరోసా పేదలకు ఆర్థిక అండ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

రాష్ట్రంలో ప్రతి నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ పింఛన్ భరోసా ద్వారా బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. దేశంలోనే అధిక పింఛన్ అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. పేద ప్రజల జీవితాల్లో ఆర్థిక ఇబ్బందులు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి నెల పింఛన్ అందే రోజు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల కుటుంబాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే నాయకత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొనసాగుతోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రూ.7 వేలు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు, వితంతువులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు పింఛన్ అందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు.

## మెగా షూ ప్లాంట్‌తో 18 వేల ఉద్యోగాలు రాయలసీమకు మరో శుభవార్త: గడ్డా ఫక్రుద్దీన్



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాయలసీమకు మరో శుభవార్త వచ్చిందని టీడీపీ ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ అన్నారు. బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడుకు వెళ్లాల్సిన మెగా షూ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కు రావడం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు, పెట్టుబడులు రాకపోవడంతో చదువుకున్న య-ువతకు తీవ్ర అన్యాయం జరిగిందని గడ్డా ఫక్రుద్దీన్ విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతోందన్నారు. దక్షిణ కొరియాకు చెందిన హ్వాసెంగ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో నాన్-లెదర్ స్పోర్ట్స్ షూ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ సంస్థ కోసం కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం పొగురుపల్లెలో ప్రభుత్వం 100 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. మూడు విడతల్లో రూ.898 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ ద్వారా 17,465 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఇందులో 80 శాతం ఉద్యోగాలు మహిళలకు లభించే అవకాశం ఉందన్నారు. ఏడాదికి సుమారు 20 లక్షల జతల షూలను త-యారు చేసే సామర్థ్యంతో ఈ యూనిట్ ఏర్పాటు కానుందని చెప్పారు. సింగిల్ డెస్క్ విధానం ద్వారా వేగవంతమైన అనుమతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక రాయితీలు హ్వాసెంగ్ సంస్థను ఆకర్షించాయని తెలిపారు. కియా, ఫాక్స్‌కాన్, అమూల్, అమరరాజా, అపాచీ, సెంచరీ ప్లై వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి నిదర్శన-మన్నారు. జూలై 3 లేదా 4 తేదీల్లో పొగురుపల్లెలో ఈ భారీ యూనిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అంతర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో భూమిపూజ కార్యక్రమం జరగనున్నట్లు గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు

## డానాపురంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

ఆదోని మండలం డానాపురం గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శా-సనసభ్యులు మీనాక్షి నాయుడు చొరవతో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరు కావడం గ్రామ ప్రజలకు ఆనందదాయకమైన విషయమని తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తో పేద కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం : జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా గౌరవప్రదంగా పెన్షన్‌లు అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస-ున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాబు రావు, మాజీ ఎంపీపీ మురళి, సోమిరెడ్డి, మారెప్ప, నాగేంద్ర, రామయ్య, ఆటోరెడ్డి, సదిక్వలి, దేవేంద్ర, ఉపేంద్రతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

## తిరుమలనగర్ సమస్యలు పరిష్కరించాలి.. కాలనీ ప్రజల ఆవేదన



ఆదోని, జూన్ 1 (అనంత ప్రభ)

ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలోని తిరుమలనగర్ శంకరమఠం కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు, కుక్కలు, పందుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ వెల్లాల లలితమ్మ దంపతులకు వినతిపత్రం అందజేశారు. శంకరమఠం పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు రఘురామయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొని కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. 15 రోజులకు ఒకసారి అర్ధరాత్రి సమయంలో అరగంట మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని, విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగడం లేదని, రోడ్లు శుభ్రం చేయడం లేదని తెలిపారు. పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బందికి పలుమార్లు చెప్పినా సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. సబ్ కలెక్టర్, డీఎల్పీవో, పంచాయతీ సెక్రటరీలకు వినతిపత్రాలు అందించినా స్పందన లేదని తెలిపారు. కాలనీ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని వెల్లాల దంపతులను కోరారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ కాలనీ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కాలనీలో పర్యటించేలా కోరుతామని హామీ ఇచ్చారు. అనంతరం వెల్లాల లలితామధుసూధన శర్మ దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థ-సారథిని కలిసి కాలనీ ప్రజలు అందించిన వినతిపత్రాన్ని అందజేశారు. తిరుమలనగర్ కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు







## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా

1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్ఫరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

AP 4PG 2- 7- 2026 THURSDAYqxp_Layout 1 02-07-2026 07:09 AM Page 4



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఎస్‌వీసీ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్‌ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్హానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థివ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్హానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్హానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com